# పండగలగా

## — పైడిపాటి సుబ్బరామశాస్త్రి

"ఏమండీ! సంక్రాంతి పండుగ వస్తోంది" అన్నది, వేణుతో రాగిణి.

"అవును. వస్తోంది."

పిల్లలకు కొత్త బట్టలున్నాయి. నాకు చీర కొన్నారు. మేమంతా పండుగకు క్రొత్త బట్టలు కట్టుకుంటే, మీరు పాతబట్టలతో వుంటే. ఏదోలా వుంటుందండీ!"

"అవును వుంటుంది- ఏంచేస్తాం!" అని నవ్వాడు వేణు.

"అదేమిటండీ అల్లా అంటారు? నేను కూడా కుట్టించుకుంటాలే అనాలి కాని!"

"అనమంటే అంటాను. నాకు కొత్త బట్టలవంటివే ఉన్నవి- మళ్ళీ ఖర్చెందుకు?"

"అలా కాదండీ! కట్టుకొని విడిస్తే అది పాతబట్ట కిందే లెక్క! గడి విప్పని బట్టలే ఆనాడు ధరించాలి. మీకు లాగూ చొక్కాలు అలవాటు కనుక. ఒక జత కుట్టించుకోండి. పదిరోజులు ముందస్తగా చెబుతున్నా" అన్నది రాగిణి ప్రాధేయపడుతూ.

వేణు కాదనలేకపోయాడు. పూర్తిగా అతడు భార్యా విధేయుడు కాకపోయినా, ఆమెమనసునునొప్పించడం ఇష్టంలేనివాడు. భార్య మనసు తీరేటట్లూ, ఎక్కువ ఖర్చు కానట్లుగా, పెద్ద పన్నాది నాలుగు మీటర్ల కోరా ఖద్దరు గుడ్డ కొన్నాడు- పైజమాకూ లాల్చీకి సరిపోయేటట్లు, హుస్సేన్‌సాహెబ్ దగ్గరకు వెళ్ళి 'కుట్టుకూలి ఎంత?' అని అడిగాడు.

"అబ్బే. ఎంతండీ! రెంటికీ పదేగా" అన్నాడు. తలవంచుకొని అతడు.

"గుడ్డ ఖరీదు ఒక్కొక్కదానికి పన్నెండు రూపాయలయితే. అందులో సగమా మజూరి?" అన్నాడు వేణు

"గుర్రం గుడ్డిదయినా. దాణా తప్పద న్నట్లు చాకిరీతప్పదు కదండీ" అన్నాడు సాహెబ్- వెనుక శాల్తీమూడురూపాయలకి కుట్టించినట్లు జ్ఞాపకం. "నాలుగు రూపాయలు!" అన్నాడు వేణు. హుస్సేన్ మాట్లాడ లేదు.

వేణు మనస్సులో, మస్తాను సాహెబు మెదిలాడు. అతడు పేదవాడు. వినయంతో పలుకరిస్తూ. ఎప్పుడయినా. చిన గుడ్డ పదిపైసలకూ. ఇరవై పైసలకూ కుట్టిపెట్టేవాడు అరుగులమీద మిషను పెట్టుకుని కుట్టేవాళ్ళా. మునిసిపాలిటీ రోడ్డు మీద 'బడ్డీ' పెట్టుకుని. దణ్ణాలు పెడుతూ. "ఇప్పుడు నా పరిస్థితి బాగుందండీ!" అని చెప్పి. "ఏమయినా పని ఉంటే. ఇప్పించండి" అని కూడా. అడిగాడు

"వెళ్ళనా?" అన్నాడు. హుస్సేనుతో.

"చెప్పానుకదండీ!" అన్నాడుహుస్సేను.

అంత మొఖమాటం లేకుండా మాట్లాడే వాడికి పని ఇవ్వడం ఇష్టంలేక. గిరుక్కున తిరిగి. మస్తాను దగ్గరకు వచ్చేశాడు వేణు.

"లాల్చీ. పైజమా. కుడతావా?"

"ఎంతకాలంనుంచో. మీబట్టలు కుట్టాలని అనుకుంటున్నాను. మీరేమో ఇవ్వరాయె!" అన్నాడు మస్తాను.

"కుట్టి ఎప్పుడిస్తావు?"

"ఎప్పుడిమ్మంటె అప్పుడే!" మంచి వాడే అని, మస్తానుకు గుడ్డలిచ్చి "మంగళ వారం ఇవ్వాలి" అన్నాడు. వేణు.

"అబ్బో! మూడురోజుల టయిముంది. తప్పకుండా ఇస్తాను." అని. గుడ్డ తీసు కొని అది తీసుకొని. పైజమా గుడ్డమీద వేసి చించి లాల్చీ అది. విడిగా కాగితం మీద వేసుకున్నాడు "ఒక్కొక్కదానికి మూడేసి రూపాయలు!"

"రేటు సంగతి మీ యిష్టం" అన్నాడు మస్తాను. వేణు మనస్సులో నాలుగు రూపాయల చొప్పునే ఇద్దా మనుకున్నాడు.


మంగళవారం అనేది వచ్చింది. "అయిందా?" అని. అడిగాడు వేణు.


"రెండు రోజులలో ఇస్తాను. పండుగ ఇంకా అయిదు రోజులకు గదా!" అన్నాడు.

"పండుగతో నిమిత్తం లేకుండానే కుట్టి ఇవ్వాలి నా గడువు మంగళవారంపోయినా. నీవు చెప్పిన రెండు రోజులలోనైనా ఇవ్వు" అన్నాడు వేణు.

దారివెంట వెడుతున్నా ఆ రెండు రోజులూ. వేణుగుడ్డల సంగతి ఎత్తలేదు మస్తాను. వేణు వెళ్ళడం. చూస్తూనే వున్నాడు. పండుగకు కుట్టే నిమిత్తం చాలా గుడ్డలు పోగుపడివున్నాయి. చేతిలో వున్న చిన్న పిల్లవాడితో. కొన్నిటికి గుండీలు కుట్టిస్తున్నాడు. "కుట్టడం పూర్తి అయినదా?" అన్నాడు వేణు. గడువయిన తర్వాత.

"ఇకనుంచి. మీ పనేగా!" అని. మస్తాను కత్తిరించిన గుడ్డముక్కలు చూపాడు.





"సరే! రేపయినా, ఇవ్వాలి" అని, వేణు వెళ్ళిపోయాడు.

"తప్పకుండా! ఎంత సేపు పని!" అన్నాడు మస్తాను అతనితో.

"అయిపోయినవా?" అన్నాడు. మరు రోజు మస్తానుతో."

కుట్టేశాగా! ఇస్త్రీకి పంపించాను. మీరు తిరిగి వచ్చేటప్పుడు కన్పిస్తారుగా!" అన్నాడు. ఆ రోజు తిరిగి వచ్చేటప్పుడు వేణు వెళ్ళలేకపోయాడు. మరురోజు వెళ్ళాడు.

"ఇస్తావా?" అన్నాడు. పండుగ గుడ్డలు అక్కడ రాసులుగా ఉన్నాయి. కుఱ్ఱవాడితో ఇస్త్రీ షాపుకు వెళ్ళి తీసుకు రమ్మన్నాడు మస్తాను. వాడు వెంటనే పరుగెత్తాడు. "ఎంత సేపు ఇక్కడ మీరు నిలబడతారు? వాడు ఇస్త్రీ చేసి చచ్చాడో లేదో? తిరిగి వచ్చేటప్పుడు రండి. తీసుకొని వెడుదురుగాని!" అన్నాడు మస్తాను.

"ఇస్త్రీయే కదా. మిగిలినది! పండుగ పని ఒత్తిడిలో ఉన్నాడు పాపం! మఱు రోజు వెళ్ళవచ్చులే" అని మఱునాడు వెళ్ళాడు వేణు. "పనిపూర్తి అయిందా?" అని అడిగాడు.

పూర్తి అయిపోయిందిగా అని పైజామా చూపించాడు. "ఇస్త్రీ చేయలేదల్లే వున్నదే?" మా కుఱ్రవాడు అన్నిటితోపాటు ఇచ్చాడనుకున్నాను. ఇవ్వలేదన్నమాట!" అన్నాడు మస్తాను.

"చూస్తే ఇస్త్రీ చేసిందో లేదో తెలియటం లేదా?" చెయ్యలేదని కనిపిస్తోందిగా! ఇప్పుడే పంపిస్తాను మీ ఎదుటే?" అన్నాడు. "అసలు దానికి, బొందు లేదల్లే వుందే! తొడుక్కోవడం ఎల్లా?" అన్నాడు వేణు.

"బొందు లేదూ?" అని, దానిని, పైకెత్తి చూశాడు. "లేదు-మీరు చెప్పింది నిజమే! బొందు మీరు వేసుకోరూ?" అని ప్రశ్నించాడు.

"ఇంతవరకు నాకు దర్జీవాడెవ్వడూ బొందులేకుండా ఇవ్వలేదు"

"బొందు, ఎంతసేపు పని! నేను కుట్టి ఇచ్చేస్తానులెండి! మీరు ఇక్కడ కూచుంటారా? లేకపోతే తిరిగి వస్తారా?" అన్నాడు మస్తాను.

"మళ్ళీ వస్తానులే! రెడీ చేసి వుంచు!"

"తప్పకుండా. రండి!"

"నువ్వు ఇన్ని మాట్లు త్రిప్పటం బాగా లేదు. మంగళవారం దాటి, మరి రెండు రోజులుదాటి, ఇంకా రోజులు దాటినై" అన్నాడు వేణు.

"సంక్రాంతి పండుగ దాటి పోలేదుగా! మిమ్మల్ని నేను ఇబ్బంది పెట్టనుగా!" అన్నాడు మస్తాను.

వేణు తలవంచుకు వెళ్ళిపోయాడు. "క్రొత్త బట్టలు కుట్టించుకున్నారా? ఎవరికైనా ఇచ్చి, మరిచిపోయారా? ఇవాళ భోగి, తలంటి అయిన తర్వాత తెచ్చుకోండి! రేపు కట్టుకోవచ్చు!" అని హెచ్చరించింది రాగిణి. వేణు కథంతా చెప్పాడు. రాగిణి నవ్వింది. "ఓలి తక్కువని, గ్రుడ్డిదాన్ని పెండ్లాడితే, కుండలన్నీ పగులగొట్టిందట! కుట్టుకూలి తక్కువని. యిచ్చి వాడి చుట్టూ తిరుగుతున్నారు. మీకు కాళ్ళ నొప్పి పట్టిందీ?"

"కూలి తక్కువనుకున్న భావం కొంతవఱకు నిజమే. కాని, వాడు పేదవాడనే జాలి కనపడిన ప్పుడల్లా వాడు సలాములు కొట్టడం, పనిఇప్పించండని వాడు అడగడం కారణాలు!"

"మీ మాటలనుబట్టి చూస్తే, వాడు సకాలంలో ఇస్తాడని నాకు కన్పడడంలేదు. "లగ్నాలు తప్పించే మనిషిలాగున్నాడు.

"అట్లాగేవుంది-వాడు వినయంతో మాట్లాడినా, గుడ్డలు ప్రోగుపడేవరికి, దర్జీ చూపుల్లో దర్జా వెలిగిస్తున్నాడు. పని లేనప్పుడేమో బీద అరుపులు అరిచాడు. ఇప్పుడు దీర్ఘాలు తీస్తూ, మాటాడుతున్నాడు."

"నా కర్థమై పోయిందండీ! అన్ని మంతాపట్టి చూడాలా? ఒక్క మెతుకు చాలు ఇన్ని గడువులు తప్పించిన తర్వాత, వాడిపె డనుకోవటం భ్రమ" అంది.

"అంతేనంటావా?"

"అంతేకాక మరెంత? ఈ పనివాళ్ళు న్నారే-వాళ్ళు పని యిచ్చేదాకా, కాలుకాలి పిల్లి కిమల్లే, వెంపర్లాడి తిరుగుతారు. తర్వా నీ ముక్కులో నా వక్కు! అంటారు. వ వాలాజీ నరుకు! వాళ్ళను యేగి పనిచేయిం కోవాలిగాని, కరాఖండీగా మాట్లాడడాని వీలులేదు. ఎంత మాటపడితే, అంత మా అంటారు. "నీ పుణ్యం, నా భాగ్యం" అవ ట్లుగా వాళ్ళ చుటూ తిరగాలి. నేను ప యిచ్చేవాణ్ణి నువ్వు కూలికి చేసేవాడవు అవ

ట్లుగా వ్యవహరిస్తే. చింపిన గుడ్డముక్కలు రబ్బిచ్చి పట్టుకుపొమ్మంటారు. ఇంకొక దర్జీ కుట్టడు" అంది.

"అంతే నంటావా?"

"కథలో కథ చెబుతాను వినండి!"

*    *

"మా తమ్ముడు కథలు గిలుకుతాడుగా! అచ్చుకాకముందే పుస్తకాలకు ఆర్డరు వచ్చింది ఎక్కడో వేయించిన పుస్తకంలో రెండు పేజీలు తక్కువయితే. పని యిమ్మని 'బిగలా' పడే. ఒక అచ్చాఫీసు వాడికి ఆ రెండు పేజీలు చేయమని ఆర్డరిచ్చాడు. అందులో ఒక పేజీ బ్లాకులు మార్చడమే! ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రూఫ్ ఇస్తానన్నాడు. మావాడు ఆశపడి ప్రూఫులు దిద్దడానికి వచ్చిచెడి ఒక మైలు నడిచి వెళ్ళాడు. మనిషి లేడుకాని, కంపోజు కానట్లు తెలిసింది. మళ్ళీ మరురోజు వచ్చినట్లు వెళ్ళాడు.

మనిషి వున్నాడు. వీడిని చూడగానే. "నేను చెయ్యమనీ. అర్జంటనీ. అంటే. మీరింకా చెయ్యలేదా?" అని. ప్రక్క పని వాణ్ణి కసురుకున్నాడు. వాడు నవ్వుతూ తలవంచుకొన్నాడు. అతడు నవ్విన కారణమేమంటే. తనకు ఆ పని చెప్పకుండా. కస్టమర్‌ని ప్లీజ్ చేయడానికి తాను విజాయితీ కలవాడననీ ప్రకటించుకోవడానికి కోపం ప్రకటించాడన్నమాట! అదిమోసమని మావాడికి తెలియదు. వాడు తలవంచుకోవడం దేనికంటే. తప్పులేకపోయినా మాటలుపడి. విషయాన్ని ప్రకటిస్తే. ఉద్యోగానికి ఇబ్బంది లేకుండా వుండడానికి!

మావాడు చూస్తూ వుండగానే పేపరు కట్టింగుకు పంపించాడు. "ఇక అయిపోతుంది. రేపు రండి!" అన్నాడు. మా వాడు ఉసూరుమంటూ వదచి మరురోజు కూడా వెళ్ళాడు. దైవికంగా ఆ రోజు యజమాని అక్కడే వున్నాడు. "కూర్చోండి ప్రూఫ్ ఇప్పుడే వస్తుంది" అన్నాడు. అవతల పనిపోతున్నా మా వాడు పడిగాపులు పడికూర్చున్నాడు. "పావుగంట దాటినా. ప్రూఫ్ రాదే! ఇంత ఆలస్యం ఏమిటి?" అని అడిగాడు మావాడు. తిరిగి యజమాని లోపలకువెళ్ళి ఐదు నిమిషాలలో వస్తుంది అన్నాడు. అంటే అప్పుడే కంపోజ్ చేయటానికి ఇచ్చివచ్చాడన్న మాట! పావు గంటకువచ్చింది. అన్నీ తప్పులే. ఒక పేజీకి ఇన్ని తప్పులేమిటి" అన్నాడు మా వాడు. "ఏమిచేయమండీ! పని వాళ్ళు దొరకడంలేదు. ఇవాళపనిలోకి వచ్చిన వాళ్ళు రేపు వస్తారనే నమ్మకంలేదు. వీళ్ళేమో జీతాలు పెంచమంటారు. పెంచితే మాకు గిట్టదు. అందుచేత 'రోజువారీ' మీద వర్కర్లను పెట్టుకోవలసి వస్తోంది. వాళ్ళకి అట్టే పనీ చేతకాదు. జవాబుదారీ ఉండదు. మీరేమో నమ్మకన్నంటారు. మా బాధలు తెలియకుండా" అన్నాడు యజమాని అయిన పనివాడు.

ప్రూఫ్ తెచ్చినవాడు మళ్ళీ తలవంచుకు నవ్వుకున్నాడు. ఇది యజమాని 'మిస్చీఫ్' అని అప్పటికి గ్రహించాడు మావాడు. వెలూన్‌కు వెళ్ళినవాడు మధ్యలో దార్చునితో పేచీ పెట్టుకురాలేడు కదా! అలాగే సహించాడు. "సవరించిన ప్రకారం వేస్తావా?" అన్నాడు మావాడు.

"వేస్తామనుకోండి! కాని. ఏదయినా. తప్పుపడితే? నేను పనిమీద అర్జంటుగా వెళ్ళాలి. రేపు మీరు వచ్చి చూసుకోవడం మంచిది. తర్వాత. నన్ను అని లాభంలేదు" తప్పులు పడుతవని యజమానికే నమ్మకం ఉన్నది. కనుక మా వాడు మరురోజు వెళ్ళి ఉన్న రెండు తప్పులూ సవరించి "ఇప్పుడు ప్రైయిక్ చేస్తారా?" అని అడిగాడు.

"ట్రెడిల్ మీద ఫారం ఎక్కి ప్రింటు అవుతోంది. అది కాగానే మీదే" అన్నాడు వర్కర్. అచ్చు తప్పులు పడవు కదా అనే తృప్తితో తిరిగివచ్చి కాళ్ళీడ్చుకుంటూ మా వాడు మరురోజు వెళ్ళాడు. యజమాని ఉన్నాడు "ఓటర్ల లిస్టు వచ్చింది. అది గవర్నమెంటుతో వ్యవహారం. రేపు తప్పక వేయిస్తాను" అన్నాడు. మరురోజు ఆది వారం కనుక ప్రెస్సు మూసిఉంది. ఆ మరురోజు ప్రొద్దున్నే గుడ్ల నీళ్ళు క్రుక్కుకుంటూ వెళ్ళాడు మా వాడు. యజమాని లేడు. "అచ్చయితే. అయిందికాని వారు ఎక్కడ పెట్టారో తెలియదు. ఇంట్లో పెట్టుకున్నారేమో" అన్నాడు పనివాడు. ఎదురుగా బ్లాకులు కనిపిస్తున్నవి. "వీటిని తీసుకువెడతాను. సాయంత్రం రబ్బిచ్చి ఫారం తీసుకువెడతాను" అన్నాడు మా వాడు. "అల్లా వీలుకాదండీ! యజమానిచేత మాకు మాటవస్తుంది" అన్నాడు పనివాడు. సాయంత్రం వెళ్ళేసరికి. యజమాని అప్పటికవున్నాడు. కట్టకట్టించి ఇచ్చాడు సొమ్ము చెల్లించిన తర్వాత. క్లీను చేయని బ్లాకులే మా వాడు. తెచ్చుకుంటుంటే. "మీరు ఏమీ అనుకోకండి! కొద్దిగా ఆలస్యం అయింది. చస్తున్నాం ఈ పనివాళ్ళతో! బ్లాకులు క్లీన్ చేసి ఇవ్వాలని కూడా వీళ్ళకు తెలియదన్నాడు. ఆర్డరుకై పంపవలసిన తేదీ దాటిపోయింది."

"అయితే. నా పనీ. అంతే అవుతుందంటావా?" అన్నాడు వేణు.

"ఏమో! పని అకట్టుకోవడం పనివాళ్ళ పని. వాళ్ళ దయాధర్మాలమీద ఆధారపడడం మన పని. రబ్బిచ్చినా పాట్లు తప్పవు!" అన్నది రాగిణి.

*    *    *


భోగినాటి సాయంకాలం వేణు దర్జీ దగ్గరకు వెళ్ళాడు. మజూరి ఇచ్చి చాలా మంది గుడ్డలు తీసుకుపోతున్నారు. అతడు ఉత్సాహంగా ఉన్నాడు.

"అయినయా?" అన్నాడు వేణు. "ఎప్పుడో అయిపోయినై" అని పైజామా ఒక్కటే యిచ్చి ఊరుకున్నాడు దర్జీ.

"మరి లాల్చీ?"

"లాల్చీకి కూడా గుడ్డ ఇచ్చానంటారా?" అని గుడ్డలు వెదికాడు. అది కనిపించింది. "ఏదీ! మీరు అది ఇవ్వలేదుగా!" అన్నాడు. గుడ్డను తిరగేస్తూ దర్జీగా.

"అది తీసుకోకుండా. గుడ్డ ఎల్లా తీసుకున్నావు?" "కొలతలు వుంటే గుడ్డ మీద కనబడవూ?" వేణు. ఆ గుడ్డను తీసేసుకున్నాడు. "ఆ రోజున నువ్వు చిడికాగితం మీద [illegible] చెప్పు" అన్నాడు.



వేణు. "ఓహో! అయితే కాగితం పోయిందిగా! పని ఒత్తిడి ఎక్కువయిపోయింది. ఇప్పుడు మాత్రం ఏమి పోయింది పండుగ. రేపుగా! కుట్టి ఇచ్చేస్తాను. ఎంతసేపు కుట్టాలి!" అన్నాడు మస్తాను.

"ఎంతసేపు కుట్టాలి!" నీవాడవు-వారం రోజు లెందుకాలస్యం చేశావు!" అయిపోయిందిగా! ఇప్పుడేమి మించిపోయింది! కుట్టిస్తానన్నానుగా!"

"నీ మూలంగా క్రొత్తగుడ్డలు తొడుక్కునే అవకాశం లేకుండా పోయింది! ఈ పైజమా కూడా పండుగకు తొడగను" అన్నాడు కోపంతో వేణు-మజూరీ ఇచ్చివేస్తూ.

"మీ వస్తువు మీకిచ్చేశాను. మీరు తొడిగితే నాకేం! తొడగకపోతే నాకేం! పెట్టెలో పెట్టుకోండి. లేకపోతే దానం చేసుకోండి! నాకేమి జవాబుదారీ!"

"అనుకున్న సమయానికి ఇవ్వవలసిన జవాబుదారీ లేదా!" అన్నాడు వేణు.

"అల్లా కోపం తెచ్చుకుంటే ఎల్లా! మని వాళ్ళమీద కోపం పనికిరాదు. నేనేమయినా మీగుడ్డలెత్తుకుపోయానా! మీకే ఇచ్చేశాగా"

"నేను అడిగేదేమిటి! నువ్వు చెప్పేదేమిటి" అన్నాడు వేణు.

"కుట్టిస్తానన్నానుగా!" "నువ్వు మోసగాడవు."

"ఇందులో మోసం ఏముంది! నేను పాతికేళ్ళనుంచి ఈ పనిలో ఉన్నాను-నన్నెవరూ అంతమాట అనలేదు. మీ డబ్బు ఏమయినా ఎగగొట్టానా! ఒక రోజు ముందు వెనకా-అంతే! ఎందుకంత తొందరపడిపోతారు!" అన్నాడు దర్జీ దర్జాగా.

"ఒక్క రోజు ముందు ఒకరోజు వెనుకేనా. అయింది!"

"మీరొక్కరే నాదగ్గర గుడ్డలు కుట్టిస్తున్నారా! నేను అందరినీ సర్దుకోవద్దా! మీరయితే. మీకు ఒక్కరే. నేను ఎంతమందికి సమాధానం చెప్పవలసివుంటుంది! నా సంగతి కూడా ఆలోచించాలి- అల్లా సీరియస్‌గా ఫైర్ అయిపోతే ఎల్లా! విచారించాలి" అన్నాడు మస్తాను ఉపదేశ పూర్వకంగా.

వేణు గుడ్డ తీసుకు వెళుతూవుంటే, "కుట్టి ఇస్తానంటే, అల్లా తీసుకుపోతారేం!" అని, బిగ్గరగా కేకలు పెట్టాడు. అక్కడి వాళ్ళకది వింతగా తోచింది.

* * *

జరిగినదంతా వేణు రాగిణికి చెప్పాడు. "అంతవరకు వాడు మంచివాడే: ఇంకొకరయితే మీరు మోసగాడని అన్నందుకు కలియబడేవాడు. మీ గుడ్డను మిమ్మల్ని తెచ్చుకోనిచ్చాడు" అని నవ్వింది. "పైజమా తొడగరన్న మాట!" అంది.

"ఈ పండుగకు తొడగాలని అనిపించడంలేదు. నిష మూహూర్తంలో గుడ్డలు కొని వుంటాను. తొడిగితే ఆ మస్తానే జ్ఞాపకానికి వస్తాడు. మనశ్శాంతి వుండదు. పండుగనాడుకూడా" అన్నాడు వేణు. రాగిణి వూరుకుంది.

పండుగనాడే బయలుదేరి వేణు హాస్పేన్ దగ్గరకు వెళ్ళాడు. "లాల్చీ కుడతావా!" అని అడిగాడు. "కుట్టనన్నానా! బేరం కుదరక మీరే వెళ్ళిపోయారు కదా! పైజమా ఎక్కడో కుట్టించినట్లున్నారు ఎక్కడో! ఇది కూడా అక్కడే కుట్టించకపోయారా!" అని ఎత్తిపొడిచాడు.

"ఇంతకీ నువ్వు కుడతావా! కుట్టవా!"

"దుకాణం ఎందుకు పెట్టుకుంది! కుట్టడానికేగా! కాని. ఇవాళమటుకు కాదు. చూడండి: ఎన్ని గుడ్డలు ఇంకా రాశిపడి ఉన్నయ్యో! వాళ్ళకు టయిముకు ఇవ్వకపోతే వాళ్ళేనయినా మాట అంటే, నాకు పీక తెగిపోయినట్లుంటుంది" అన్నాడు. హాస్పేనుకూ, మస్తానుకూ ఎంత తేడా-అని. మనస్సులో అనుకొని వెళ్ళిపోయాడు వేణు

* * *

పండుగనాడు.భోజనాలయిపోయినై.రాగిణి క్రొత్త పంచ ప్లాగ్ తీసి పసుపుతో అలంకరించి వేణును ధరించమంది.

"ఇవెక్కడివి!" అన్నాడు వేణు ఆశ్చర్యపడుతూ-

"మా నాన్న చీర కొనుక్కోమని. ఒక పందరూపాయలు మనియార్డరు చేశాడు. గడివిప్పవిని నాకున్నాయి. మీ పాత ప్లాక్ తీసుకొని రెడిమేడ్ షాపుకు వెళ్ళి. ఆ 'ఆది' ప్రకారం, ప్లాక్ ఇమ్మంటే ఇచ్చారు. దోవతి. బిసెంటు రోడ్డులో ఒక షాపులో కొన్నాను" అంది నవ్వుతూ.

వేణు ధరించాడు.

"ఇది నీ సంక్రాంతి కానుక అన్నమాట" అని అన్నాడు.

"పసిపిల్లలు పట్టుపట్టినట్లుగా మీరు ఆ దర్జీ కుట్టిన పైజమా ఈ పండుగకు తొడగనని భీష్మించారుగా! అందుచేత పంచె కొనవలసివచ్చింది" అంది రాగిణి.



అలంకరణ

—చిత్రం: అంధావ ఉష. కాశీబుగ్గ